వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి - స్వంత కధలు రచనలు



16.“మేనమామల ఇల్లు”   15-05-26

ఎదో ఒక పండగొచ్చిందని సెలవిచ్చారు– ఆఫీసుకు . తోలుతున్న బులెట్ బండిని రోడ్డు పక్కరోడ్డు లోకి ,ఆ తరువాత   దానికి ఇంకా పక్క రోడ్ లోకి , చివరికి ఒక డొంక రోడ్ లోకి పోనిచ్చాను .

అప్పుడు ఓ చిన్న పల్లెటూరు - ఆవూరికి అనుకున్న చెరువు , ఆ చెరువు కట్ట మీద కట్టిన ఒక పెద్ద పెంకుటిల్లు కనపడింది .” మేనమామల ఇల్లు “ అనే ఓ పెద్ద ఆర్చీ బోర్డు ఆ ఇంటి గేటు స్తంభాల మీద వుంది .

మీరో నేనో తొందరపడి ఎదో ఎదో అనుకోవటానికి వీలు లేకుండా వాకిటి ముందు కళాపీ చల్లి ముగ్గులు పెట్టి వున్నాయి . గడపలకు పసుపూ కుంకాలు , గుమ్మాలకు మామిడి ఆకులూ-ఇంటిముందు వేసిన తాటాకుల పందిరి గుంజలకు కొబ్బరి మట్టలు కట్టారు . ఇంట్లో వారు అతిధులను ఆహ్వానిస్తున్నారని , ఈ ఇంటిని పరమ పవిత్రంగా చూడాలని ఎవరికైనా తోచే విధంగా ఆ ఇల్లు వుంది .

నేను లోపలి కి బండి నడిపి స్టాండ్ వేస్తుండగా - తలుపు చాటునుండి ఓ పద్మనేత్రి నన్ను చూసి “ అమ్మా “అని లోపలికి పరిగెత్తింది .   లోపలినుండి ఎవరో ఒకామె బయటికి వచ్చి “ ఎన్నాళకు చూసా నయ్యా ? బొత్తిగా మీ మేనమామల ఇండ్లు మరిచి పోయినట్లున్నావు “ అని నా చేతిలోని హెల్మెట్ అందుకుంది .ఆమె ఈ ఇల్లు నా మేనమామల ఇల్లు అని చెప్పటానికి తగ్గ యాక్టు చేస్తున్నది. అంటే ఈమె నా మేనత్త రోల్ వేస్తున్నదని నాకు తట్టింది . ఇట్లా అయితే ఇందాకటి పద్మ నేత్రి నా మరదలి రోల్ వేస్తున్నట్లు కావచ్చు అని తోచి గుండె పిటపిటలాడింది.

ఇంతలో నా మేనమామల రోల్ వేస్తున్న నలుగురు బీమన్నలు వచ్చి నన్ను పలకరించి, మర్యాదచేసి   ఓ నులక మంచం మీద కోచో పెట్టారు . నేను అడిగిన కొద్దీ వారు చెప్పారు . అది మీకు చెబుతాను .

ఈ ఊరిలోని ఈ ఇల్లు అకస్మాత్తుగా ఎదో ఒక పండగకు ముందు రోజున తెరుస్తారు. మేన మరదలు లేదే ఆమెతో సరదాలు లేవే అని ఫీల్ అయ్యే అబ్బాయిలు ఇక్కడ గెస్టులుగా ఉండొచ్చు . మేనా బావ లేడే - జీవితం లో సరదా లేదే అని ఫీల్ అయ్యే అమ్మాయిలు స్వచ్ఛందం గా ఇక్కడకు వచ్చి . మరదలు రోల్ వేయొచ్చు ట . దేనికైనా “అవైలబిలిటీ అఫ్ సీట్స్” ఏ ముఖ్యము ట కానీ దేనిలోనూ డబ్బు ప్రమేయము లేదట .   డబ్బు ప్రమేయం లేదు కాబట్టి ఇక్కడ ఏ అనైతికతకు వీలు లేదన్నట్లు అని కూడా వివరించారు .

భావలు మరదలితో ఎంత వరకూ ఉండాలో అంత వరకే ఉండాలి అని - లేక పోతే   కోపమూర్తి ఐన పెద్ద మేనమామ తక్షణం జోక్యం చేసుకొని తల పగిలేట్లు కొట్టి, కోదండం తీయిస్తాడని కూడా చెప్పారు . ఇక్కడ మరదలి రోల్ వేసే వాళ్ళు డీసెంట్ అండ్ ఎడ్యుకేటెడ్ అమ్మాయిలు .వీళ్లకు స్నేహితురాళ్ళుగా , పని మనుషులుగా, వంట మనుషులుగా రోల్ వేసే అమ్మాయిలు అందరూ ఈ ఇంట్లోనే వుంటారు . ఏది ఏమైనా ఈ ఇంట్లోకి ఒక్క పండగకి నలుగురిని మించి అబ్బాయిలను రానివ్వరు . అబ్బాయిలకు తగ్గ సంఖ్యలో అమ్మాయిలు రాక పోతే అబ్బాయిలు మరదళ్ల కోసం తన్నుకు చావాలి అన్నారు .

నా అదృష్టం కొద్దీ ఇప్పుడు ఈ మేనమామల ఇంటికి నాలుగో గెస్టు ను. నా తరువాత గేట్లు మూసి వేశారు . అట్లాగే మరదళ్ల రోల్ వేయటానికి కూడా నలుగురు యంగ్ డీసెంట్ అమ్మాయిలు వచ్చి ఈ ఇంట్లో వున్నారు అని అందువల్ల నాకు మరదలి కొరత లేదని కూడా చెప్పారు .

ఇంతలో ఎవరో ఒకమ్మాయి తలుపు ట్ చాటు నుండి చూస్తూ ఉంటే “ హాయ్ “ అని చెయ్యూపాను ఏమవుతుందో చూద్దామని .

ఆపిల్ల బయటికొచ్చి “ నన్ను మర్చి పోయావేమో అనుకున్నా బావా “ అన్నది. అంటే ఆమె నా మరదలుగా ఉండటానికి డిసైడు అయ్యింది అనేకదా ?
ఇహ ఆమె నన్ను కాఫీతాగుతావా? టీ తాగుతావా? అని అడిగింది . ఏదన్న తింటావా అంది. నేను వండితే తింటావా ?నేను మీ అమ్మలా - మా అత్తలా వండలేనేమో ? అన్నది .
వండు అనగానే పులిహోర గారెలు సేమ్యాలు వండుతాను అంది .పిండి రుబ్బేటప్పుడు , చెమట చుక్కలతో నిండిన నా అందం చూడు అంది . అన్నట్లే చెమటలు కారుస్తూ గారెలు వండింది కూడా. రాత్రి ఎని మిదింటికి మా మేనత్త కేరెక్టార్ వేసేటి ఆమె వచ్చి “ వూరికే ఆలా బొమ్మలల్లె కూచోక పోతే అలా సినిమాకు పోలేరా ? అన్నది .   సినిమాకు పోవాల్సి వస్తుందని మేము ఊసులాడుకుంటూ కూచున్నాము . అది పెద్ద తప్పయింది . .రాత్రి పదింటి వేళ   మా పెద్ద మేన మామ వచ్చి “మాట్లాడుకుంది చాలు ఇక పడుకోండి” అని హెచ్చరించి వెళ్ళాడు .
“మెలుకుతూ వుండు . మళ్ళా వస్తాను “ అని ఆ మరదలు వెళ్లి పోయింది .

జీవితానికి ఇట్లాంటి ఎక్సపీరియన్సు ఒకటి చాలు. .తనతో కాంటాక్ట్ అవటానికి ఆమె ఫోను నెంబర్ ఇమ్మని అడిగాను . “ నాన్నను అడుగు “ అని ఆమె అంది .” నేను ఆయన్ని అయన పిల్ల ఫోను నెంబర్ ని అడిగితే ఆయన “ నా పిల్లని నీకిచ్చేదే లేదు . మీ నాన్న నన్ను అనరాని మాటలన్నాడు. న చెల్లికి నరకం చూపించాడు . అదంతా మీకు తెలియదు” “అని నా మీద ఇంతెత్తున ఎగిరాడు .ఎగిరి గది తలుపులుధడాలున మూసి చక్క పోయాడు .   మేనమామ బారిన పడి విడిపోయిన భావా మరదలు లాగా మేము విరహంతో విడిపోయాం అని నేను అనుకున్నాను .” అంతే “ అని ఆమె కూడా అంటుందో లేదో తెలీదు. …..

మరదలు అంటే అంతే ఇంతే కదా , అందీ అందని మామిడి పండు అనుకుంటూ నిద్రలోకి జారుకున్నాను .

నిద్ర లేచి చూద్దును కదా నేను నా కాళ్ళు చేతులు బాగా కట్టేసి నన్ను ఉయ్యాల వేలాడేసినట్లు మామిడి చెట్టుకు అడ్డంగా వేలాడేసారని తెలుసుకున్నాను .బాగా ఫ్యాసు వస్తున్నాయి ఇట్లాగే కానించేద్దామా ? కానించే ముందు , కింద ఏముందో ఏమో చూద్దామని కిందకు చూసాను . నా కింద ఓ కుర్చీ వేసుకొని నా మరదలు కూచొని వుంది . ఇప్పుడు ఫ్యాసు ను ఏమి చేయటం రా దేవా అనుకున్నాను .తరువాత ఇం కొంచం పరిశీలనగా చూసికుర్చీలో కూచుని వున్నా నా మరదలు నెత్తిన జుట్టుతోనూ , చెవులకు బుట్టలతోనూ , వంటి మీద పట్టు లంగా జాకెట్ తో వున్నా అస్థిపంజరం అని తెలుసుకున్నాను .
మీకు నా అనుభవం మీద ఏదన్నా సానుభూతి ఉంటే , నాను దా ఫ్యాసు పోసుకున్న సంగతులు ఏవీ అడగకండి . దారిన పోయే వారు కట్లు విప్పి కిందకు దింపారు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కల్పిత కథ .

15. హెర్మ్యూజ్ గురించి 14-05-26

“ఇరాన్” ఆసియా ఖండము లోని దేశము . ఆసియా ఖండములో ఇరాన్ వున్న ప్రాంతాన్ని వెస్ట్ ఆసియా అని మిడిల్ ఈస్ట్ అని కూడా వ్యవహరిస్తారు .
సౌదీ అరేబియా , ఇరాన్ , ఇరాక్ , ఇస్రేల్ , ఈజిప్ట్ వంటి దేశాలు మిడిల్ ఈస్ట్ దేశాల జాబితాలో ఉంటాయి .

ఇరాన్ కు మొతం 7 దేశాలతో భూ భాగపు సరిహద్దులున్నాయి . 1. ఇరాక్ ,2. టర్కీ 3. అర్మేనియా 4. అజర్ బైజాన్ 5. తర్కమేనిస్తాన్ 6. ఆఫ్ఘనిస్తాన్ 7. పాకిస్తాన్ .
ఇవి కాక ఇరాన్ కు మూడు సముద్రపు సరి హద్దులు వున్నాయి . ఒకటి కాస్పియన్ సముద్రము { ఇది పేరుకే సముద్రము గానీ నిజానికి ఒక పెద్ద సరస్సు వంటిది . }

ఇరానుకు రెండొ సముద్రపు సరిహద్దు పెర్షియన్ గల్ఫ్. గల్ఫ్ అనగా మూడు వైపులా భూ భాగము వుండి నాలుగో వైపు సముద్రములోకి నోరు తెరుచుకుంటుంది . ఈ తెరుచుకుని వున్నా ప్రదేశము లోకి ఇండియన్ ఓషన్ యొక్క సముద్రపు ప్రవేశించి పెర్షియన్ గల్ఫ్ ని ఏర్పరుస్తుంది . నిజానికి పెర్షియన్ గల్ఫ్ ని ఒక సముద్రము అని చెప్పరు. ఇది సముద్రపు నీటి మడుగు అనే విభాగం లోనిది గా చెపుతారు .ఈ నీటి మడుగు 2లక్షల 41 వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యం తోఉంటుంది. సముద్రపు ఆటుపోట్లకు , తుఫాన్లకు ఇది అంతగా ప్రభావితం కానందువల్ల ఇది నౌకా వాణిద్య రంగంలో కీలక పాత్ర వహిస్తూ ఉంటుంది .

ఈ గల్ఫ్ అంచులు ముగిసిన చోట ఇరాక్ , గల్ఫ్ కు ఎడమ చేతి వైపు కువైట్ ,సౌదీ అరేబియా QUATAR కటార్ , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆ తరువాత ఒమాన్ దేశాలు ఉంటాయి .ఇవన్నీ ప్రపంచానికి పెట్రోల్ ని అందించే దేశాలే . ఈ గల్ఫ్ కి కుడి చేతి వైపు మొత్తముతీరము అంతా ఇరాన్ భూ భాగమే ఉంటుంది . ఈ తీరము పొడవు 1536 కిలోమీటర్లు. ఈ గల్ఫ్ తీరము దృష్ట్యా కావచ్చు - ఇరాన్ మిడిల్ ఈస్ట్ దేశాలన్నీ తన ప్రభావానికి లోబడి ఉండాలి అన్నట్లు ప్రవర్తిస్తుంది . తనకు అనుకూలించని దేశాలలో ఉగ్రవాదుల ద్వారా అశాంతిని సృష్టిస్తూ ఉంటుంది . ఇతర దేశాలు ఇరాన్ తమ దేశాలలో అస్థిరత్వాన్ని ప్రవేశపెట్టటానికి ప్రయత్నిస్తుంది అన్న భావం తో ఉంటాయి .

ఇండియన్ ఓషన్ యొక్క నీరు పర్షియా గల్ఫ్ లోకి చొచ్చుకు పోయి వుంది అని చెప్పుకున్నాముకదా . ఈ చొచ్చుకు పోయిన ప్రాంతము ఒక కడవ కు వున్నా మూతి లాంటిది అని అనుకుంటే - దాని పేరే హెర్మూజ్ . ఈ మూతి వెడల్పు 30-35 కిలోమీటర్లు . మిడిల్ ఈస్ట్ దేశాలనుండి ఆయిల్ కొన్న ఏ దేశపు నౌక అయినా ఈ హర్ముజు ను దాటవలసిందే .

తనకు కల 1536 కిలోమీటర్ల తీర రేఖాపై నా , పర్షియన్ గల్ఫ్ కు మూతి వంటిది ఐన ఈ హెర్మూజ్ పైనా ఇరాన్ పెత్తనం / ఆధిపత్యం చేస్తూ ఉంటుంది . అయితే అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఈ పెర్షియన్ గల్ఫ్ మీద ఎవరికీ స్వంత హక్కులు లేవు . ఎవరైనా రావొచ్చు పోవచ్చు . ప్రపంచ సముద్రాల మీద అందరికీ హక్కువుందని అమెరికానే ప్రకటించింది. దీని ఆధారంగా వర్తక వాణిజ్యాలు జరుగుతుంటాయి. అందువల్ల నే ప్రపంచ దేశాలు ఈ గల్ఫ్ కు చుట్టూ వున్నా దేశాల నుండీ క్రూడ్ ఆయిల్ తీసుకు పోతూ వుంటాయి .

మిడిల్ ఈస్ట్ లో ఒక దేశమైన - ఇస్రేల్ కి, రాజకీయ కారణాల వాళ్ళ అమెరికా . ఆయుధాలు సైనిక సాయం అందిస్తూ ఉంటుంది . ఇస్రేల్ కి అమెరికాకి స్నేహం బల పడితే , పెర్షియన్ గల్ఫ్ పైన, గల్ఫ్ దేశాల పైనా తన పట్టు కు ఏదన్నా ముప్పు రావచ్చు అని భావించిన ఇరాన్, పురుషియన్ గల్ఫ్ ద్వారా ఇజ్రాయిల్ వైపు పోయే అమెరికా నౌకలు తన అనుమతి తీసుకోవాలని కట్టడి చేయటం ప్రారంభించింది . దీని కారణంగా అమెరికా ఇరాన్ పై యుద్ధము ప్రకటించింది .

అమెరికా ఇరాన్ పై యుద్ధము ప్రకటించగానే , మిడిల్ ఈస్ట్ లో దొరికే ఆయిల్ యొక్క అవసరత కొద్దీ ప్రపంచ దేశాలన్నీ తన వైపు నిలవాలన్న కోరికతో ఇరాన్ హెర్మూజ్ను దిగ్బందించింది . ఆపైన ప్రపంచ దేశాలు తన పక్షాన ఉన్నట్లు కొన్ని స్టేటు మెంట్లు ఇచ్చింది .మన వారు కూడా అదే నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు . అయితే బహిరంగంగా ఎవరూ కూడా ఇరానుకి మద్దతు ఇవ్వలేదు . ఎవరికీ కూడా తమ నౌకలు పర్షియన్ గల్ఫ్ లో

స్వేచ్ఛగాతిరిగే అవకాశం కోల్పోవటం ఇష్టం లేక అట్లా జరిగింది . చివరికి ఇరాన్ రష్యా వద్దకు చైనా వద్దకు స్నేహ హస్తం కోసం పోయింది. అమెరికాకి వ్యతిరేకంగా ఓ కూటమి ఏర్పాటు చేద్దామని ప్రతిపాదించింది . దీనికి చైనా రష్యాలు అంగీకరించాయి కానీ ఆయుధ సాయం చేసేందుకు ఏ అంగీకారము తెలపలేదు . మూడో ప్రపంచ యుద్ధము ప్రరంభము కాకూడదు అని అందరూ కోరుకోవటమే ఇందుకు కారణం .
ప్రపంచము మొత్తానికి చెందిన పర్షియన్ గల్ఫ్ , తన సొంత మైనట్లు ఇరాన్ ప్రవర్తించటం యుద్ధానికి కారణము అని నేను భావిస్తాను .
ఇదికాక అమెరికాను వ్యతిరేకించే దేశాలకు తానె కేంద్రబిందువు గ ఉండాలనే ఆకాంక్ష కూడా ఇరాన్ కి వున్నది . అందువలన యుద్ధము క్లిష్ట పరిస్థితులకు చేరుకుంది .
ఇరాన్ కాక రష్యా కూడా ప్రపంచ దేశాలకు ముడిచమురును సప్లై చేస్తుంది . ఎక్కువ భాగం పైపు లైన్స్ ద్వారా సప్లై చేస్తుంది . ఈ పైపు లైన్ల పొడవు 51,707 కిలోమీటర్లు. పైపు లైను కుదరని చోట అనగా ఇండియా మరియూ చైనాలకు సముద్ర మార్గాల ద్వారా చేరవేస్తుంది . దీనిమీద అమెరికా ఆంక్షలు ఉంటాయి కానీ - రష్యా ఈ నౌకలను రష్యాకు చెందిన నౌక కాదు అన్నట్లు రూపూందించి అందులో ముడిచమురు ను తరలిస్తో ఉంటుంది .ఈ నౌకలను shadow fleet అంటారు. అందువల్ల మనకు ఆయిల్ కరువు లేదు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి య్యొక్క రచన

14. పరమానందయ్య గారి తెలివైన శిష్యుడు   **14-05-26**

పరమానందయ్యగారి శిష్యులందరూ అతి తెలివి తక్కువ వారనే పేరు వచ్చింది కదా ? కాదు .. కాదు వారిలో తెలివి గలవాళ్ళు కూడా వున్నారు - అది ఎవరో కాదు నేనే .. అనుకున్నాడు ఒక శిష్యుడు .అతడే మన తెలివిగల శిష్యుడు.

పరమందయ్యగారు ఎప్పటిలాగానే శిష్యులను పిలిచి " రాజ ప్రసాదానికి వెళ్లి నేను ఇమ్మన్నాను - యజ్ఞము కోసము అని చెప్పి - ఒక కుండడు ఆవునేయి పట్టు కు రాండ్రి " అన్నాడు .

మీరు బాగా ఆలోచించండి .గురువు గారి ముందు తన తెలివి తక్కువతనం చూపించటానికికి ఏ శిష్యుడుఇష్టపడడు . ఎందుకంటే తెలివి తక్కువ వాడినే కదా గురువుగారు తిదత్తాడు, కొడతాబు.

.
మన తెలివైన శిష్యుడు మిగతా శిష్యులందరినీ పక్కకు నెట్టి ముందుకు వచ్చి " మీ మూలకంగా - నే కదా పరమానందయ్య శిష్యులు అంటే- మనలో ప్రతి ఒక్కడూ ఎదో ఒక తెలివి తక్కువ చవట అనే అభిప్రాయం ఏర్పడింది . మీవల్ల నా లాంటి తెలివి గల వాడి

గుర్తింపు కూడా గంగలో కలిసిపోతోంది .నేను వెళ్లి నెయ్యి తీసుకువచ్చి మనం తెలివి గల వాళ్ళం అని పేరు తెప్పిస్తాను " అని ప్రతిన పూని రాజమందిరం వెళ్లి అక్కడ నుండి నేతి కుండ పట్టుకొని తిరుగు ప్రయాణమై ఆశ్రమం చేరాడు .

" నెయ్యి ఏదిరా ? " అని అడిగాడు గురు గారు .
" దారిలో ఓ బండ రాయి నన్ను అటకాయించి - నెయ్యి దొంగిలించి- నేలకు ఇచ్చింది " అన్నాడు శిష్యుడు .

" మరి సగం పగిలిన ఆ కుండ ఇక్కడిదాకా తేవటం ఎందుకూ ? అని అడిగాడు గురు గారు .

"మీ గురు గారు నువ్వు చెప్పింది నమ్ముతారో నమ్మరో .. సాక్ష్యం పలుకుడుకి వస్తాను పద... అనినావెంట అదే వచ్చింది .. " అన్నాడు శిష్యుడు .

గురువుగారు శిష్యుడిని ఎమీనీ అనలేక పోయారు . శిష్యుడు తెలివైన వాడైతే ఎవరూ ఏమీ అనలేరు

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ

13. ప్లానింగ్ ఫెర్టిలిటీ .. 13-05-26

ప్లానింగ్ పద్మ బయటికి వచ్చి " పదండి పోదాం " అంది. తన తయారీ పూర్తి ఐంది అన్నట్లు .

"మన పెళ్ళై ఇంకా నెల కాలేదు .అప్పడే ఫెర్టిలిటీ సెంటర్ కు ఎందుకు ?. మనలో ఏమీ లోపం లేదని మనకు తెలుసుగా ?" అన్నాడు మోహన్ .

" అట్లా కాదు - మన ప్లానింగ్ లో ఏ లోపం లేదని అందరికీ తెలియవద్దా ? మనము ప్రేమించుకున్నపుడు , లైఫ్ లో బాగా సెటిల్ ఐ .లైఫ్ ని ఎంజాయ్ చేసి, అపార్ట్మెంట్ కొని , నలభై లు దాటినాక పెళ్లి చేసుకుందామని ప్లాన్ చేసుకొని అట్లాగే పెళ్లి చేసుకున్నాం . నేను పెళ్ళిచేసుకునే ముందు అందరితో " మేము పిల్లలను ప్లాన్ చేసుకొని , వాళ్ళ కోసం అనే పెళ్లి చేసుకుంటున్నాము "- అని చెప్పాను . అప్పుడు అందరూ " ప్లానింగ్ పద్మ " అంటూ నన్ను తెగ మెచ్చుకున్నారు .ఎవరూ కూడా మనం అనవసరంగా పెళ్లి చేసుకుంటున్నామని అనుకోకుండా , ఓ ప్లాన్ ప్రకారం పెళ్లి చేసుకుంటున్నామని అనుకున్నారు . పెళ్లి ఐన వెంటనే పిల్లల్ని కనటం , మనకు అరవై వచ్చే లోపే వారిని ఇరవైలు దాటిచటంమన ప్లాన్ లో ఉందా లేదా ? . పిల్లలు వాళ్ళ దారిన వాళ్ళు పుట్టటానికి బదులు , మనం లక్షలు ఖర్చు చేసి పుట్టించుకుంటే అది నలుగురిలో మనకు అదో గొప్పగా ఉంటుంది . మనము

సంపాదించుకున్నందుకు సార్ధకత ఉంటుంది. పిల్లలు లేని లోటు ఒక్క నెల కూడా ఓర్చుకోకుండా హాస్పిటల్ చుట్టూ గుడుల చుట్టూ తిరిగిందనే మంచి పేరు కోసం నేను ప్లాన్ చేసుకోవద్దా ? మనకు పుట్టిన పిల్లలు " అమ్మా ..మేము దేముని చేతుల్లోనుండి మీ చేతుల్లోకి వచ్చేదాకా వేచి చూడకుండా , ఓ ప్లాన్ ప్రకారం మిమ్మల్ని కిందకు లాక్కొచ్చాబు, యు ఆర్ గ్రేట్ " అని మనతో అంటూ ఉంటే ఎంత గొప్పగా ఉంటుందో చూడండి . పిల్లల కోసం వాళ్ళు అన్ని లక్షలు ఖర్చు పెట్టారంటే వాళ్లకు పిల్లలంటే ఎంత ప్రాణమో ? . అంత ఖర్చు తరువాత పుట్టారంటే ఆ పిల్లలు ఎంతటి కారణ జన్ములో? అని నలుగురూ అనుకునేట్లు చేయటమే నా ప్లానింగ్ . అందరి లాగానే మీకూ పిల్ల గురించి ఏమీ తెలీదు . పదండి వెడదాం " అన్నది పద్మ .

ఫెర్టిలిటీ సెంటర్లు ఇట్లాగే బాగుపడుతున్నాయేమో నని ఓ అనుమానం వుంది కాబట్టి .

వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

12.రాజ యోగం .. 12-05-26

బ్రిటీషు వారు రాక ముందు - మనకి రాజులు వున్నారు . బ్రిటిష్ వారికి రాణీ వున్నది . రాజు రాణి ల ,క ధలు మన రక్తం లో .. నరనరానా జీర్ణించుకుని ఉంటాయి . రాజుల కథల వల్లే " చందమామ " పుస్తకం హిట్టు అయ్యింది. కాంతారావు .. రామారావు .రాజుల వేషాలు వేసి చేసిన . కత్తి యుధాల వల్ల అనేక సినిమాలు , హిట్టు అయ్యాయి . భారత , రామాయణాలు రాజుల కధలు అవటం వల్లనే అవంటే మనకు పిచ్చి ప్రేమ. ఇంతకీ అనొచ్చేది ఏమిటంటే మనకు రాజులంటే వల్ల మాలిన ప్రేమ

బ్రిటీషు వారికి ముందు మనకు రాజ యోగం ఉండేది . బ్రిటీష్ వారి వల్ల - రాణీ యోగం కూడా అనుభవించాం. 1947 నుండీ మనము అకస్మాత్తుగా భారత దేశంలో ఓ రాజూ గాని రాణీ గానీ లేని ఖర్మం ఎదుర్కొన్నాము .

బ్రిటీషు వారు భారత దేశాన్ని విడిచి వచ్చినాక " వారికి ఓ రాజునో , ఓ రాణీనో ? ఇచ్చి వచ్చారా ? అని ఓ పెద్ద రాజకీయ వేత్త - తన క్రింది బ్రిటీషు అధికారి అడిగాడట . బ్రిటన్ వాళ్లకిఅప్పటికీ ఇప్పటికీ రాణీ వుంది, వాళ్లకు రాణులంటే ప్రేమ . మనకు రాజులంటే ప్రేమ. అందువల్ల మనుషులంటూ ఉన్నాక, వారికి రాజునో, రాణీనో లేకుండా ఎట్లా బ్రతుకుతారని అలోచించి అయన ఆలా అడిగాడు అనుకున్నారు.

" వారు భారత దేశానికీ స్వతంత్రం కావాలంటే అది ఇచ్చి వచ్చాము .. వాళ్లకు కూడా రాజులంటే తగని ప్రేమ, ఒక వంద సంవత్సరాలు గడవకముందే ..భారత దేశం లో ప్రజాస్వామ్యం పోయి రాజులు తల ఎత్తుతారు . అందుకని మేము - పేరుకు ఆలా పడి వుండే రాజును కూడా ఏర్పాటు చేయకుండా వచ్చాం . కాలం చల్లగా చూస్తే .. మళ్ళా మన రాణీ పాలనే రుచిచూస్తారేమో " అన్నాడుట.. అడిగించుకున్నాయన.

పై మాటాలు నిజమై ఉంటాయి . మన నాయకులు ప్రపంచంలో కాస్త పచ్చగా కనపడిన ప్రతి దేశం దెగ్గరికి వెళ్లి " రండి మా వూళ్ళో కంపెనీలు పెట్టండి .. మీ ఇండస్ట్రియల్ ఎంపైర్ కోసం ముందు గా కొంత స్థలం ఇస్తాం ..మీకింద పని చేయటానికి మా జనము మ్ వస్తారు. . ఆపై మీరు ఏవి ఎంత కావాలంటే అంత ఇస్తాము ..మీ మీద మా అదుపు ఎదో కాస్త నాంకె వాస్తే గా ఉంటుంది . మీరే మా రాజు అనుకోని , మేము మీ సామంత రాజుల్లా మసులుకుంటాం" అని ఆహ్వానించి వస్తారు .

ఈస్టిండియా కంపెనీ పిలవని పేరంటానికి వచ్చి , దేశాన్ని అతలా కుతలం చేసి వెళ్ళింది . ఇక పిలిచిన పేరంటానికి వచ్చిన కంపెనీల వాళ్ళు - చివరికి మన దేశాన్ని ఏమి చేస్తారో మనము ఊహించలేము .

చివరికి, పిలిచిన పేరంటానికి వచ్చిన పెద్ద పెద్ద విదేశీ కంపెనీలన్నీ .. భారత దేశంలో చిన్న చిన్న సామ్రాజ్యాలు సృష్టించు కుంటాయి. .. కొన్నాళ్ళకి తమ సామ్రాజ్యాన్ని ఇంకా పెద్ద కంపెనీలో కలిపేస్తాయి. ఆకంపెనీ ఇంకా ఇంకా పెద్ద కంపెనీలో కలిసి పోతుంది ఈ రకంగా భారత సామ్రాజ్యం .. ఇతరులకు వ్యాపార సామ్రాజ్యం గా మారుతుంది .. అందులోనుండి రాజు పుట్టుకు వస్తాడు , మనకి మళ్ళా రాజయోగం పడుతుంది.

మనము ఒక ఈస్టు ఇండియాను పొమ్మంటాము .. మరో ఈస్టు ఇండియా లాంటి దాన్ని రమ్మంటాము .. పరిపాలన లో వుండే చిక్కులు, కష్టాలు కంపెనీ వాళ్ల నెత్తిన పడ వేసి సుఖాలు విందులు వినోదాలు తాము అనుభవించాలని సామంత రాజుల్లాంటి , మన రాజకీయ నాయకులు కోరుకుంటూ వుంటారు .

మనకెప్పుడూ ఒక రాజునో రాణినో ఉండాలి అని మనకు తెలియక పోవచ్చు గానీ వుండాలని మన నాయకులకు తెలుసు . అందుకని మా రాజుగా రావయ్యా అని మన నాయకులు అందరినీ /ఎందరినో అడిగి చూస్తూ వుంటారు . చివరకు ఎవరో ఒకరు మన రాజుగా వస్తాడు. వచ్చి మన ప్రజా స్వామ్యంపై, పై పాలన చేస్తాడు .

వారణాసి ఉమా శ్రీరామ కృష్ణ అఫ్ అమరావతి సొంత రచన

11.బట్టతలా పొట్టా – తగ్గటం **29-12-22** మరలా **11-05-26**

పెళ్లిళ్ల పెద్దయ్య గారు వరుడి తండ్రితో మాట్లాడుతూ వున్నాడు . అయన చెబుతున్నది ఏమిటంటే "పిల్ల ఎత్తు అంటే ఏత్తు కాదు . నాలుగు ఐదు ఆరు మధ్య నుంటుంది. కళ్ళు అటొకటి ఇటొకటి ఉన్నాయంటారు . కానీ అందరికీ అట్లాగే కదా వుంటాయని అనుకోవాలి . పిల్ల టీవీ చూసే టప్పుడు, కళ్ళు బ్రైట్ గాను,   విచ్చుకున్నట్లు గానూ , మనుషులను చూసినప్పుడు డల్లుగానూమెల్లగానూ , చింత పిక్కే లాగానూ   ఉంటాయి అంటారు . పిల్లని ఎండలో నుంచో పెడితే నల్లని రంగు అనటానికి వీలుకాని కాని రంగు లో ఉంటుంది . ఒక్క సారిగా చూస్తే వొళ్ళు లావు అనిపిస్తుంది కానీ నింపాదిగా చూస్తే   సన్నపు పిల్లే అనిపిస్తుంది . పిల్ల వెంట మూడు కోట్ల ఆస్తి వస్తుంది . తండ్రి తదనంతరం ఇంకో ఆరు వస్తాయి "

వింటున్న పిల్లవాడి తల్లి అడిగింది " మీరు చెప్పింది చూస్తే మాకు ఏమీ అంచనాకు అందటం లేదు . అసలు పిల్లఎంత బరువుంటుందో అది కూడా చెప్పండి? "అని .

" అక్కడికీ వస్తున్నా నమ్మా .. పిల్ల బరువు ముప్పై కేజీలు అనుకోవచ్చు "

అప్పుడు పిల్లాడి తల్లి మూతి ముక్కు విరిచి ఇంకా రెట్టించి   " మరీ ముప్పై ఎలాగా ఉంటుందండి? అనుకోవటానికైనా ఓ హద్దుండాలి "అని సాగదీసుకుంటూ అడిగింది.

.

ఇప్పుడు పెళ్లి పెద్దయ్య " వెనుక మూడు కోట్లు వున్న పిల్ల అంతే బరువు ఉండటంలో ఆశర్యం ఏమిటమ్మా? అన్నాడు.

.

" అంతే మీరన్న ముప్పై కేజీలే కరెక్ట్ . ఆమెకేమీ తెలీదు " అన్నాడు వరుని తండ్రి .అని అంతటితో ఆగకుండా " మా అబ్బాయి కి సాలుకు ముప్పై లక్షల సాఫ్ట్ వెర్ వుద్యోగం వుంది .40 వయస్సు , 60 % బట్ట తల, 30 కేజీల పొట్టతో కలుపుకుని 100 కేజీల బరువు వుంది. డబ్బుని బట్టి వాళ్ళ అమ్మాయికి బరువు ని తగ్గించినట్లే , మా అబ్బాయి జీతాన్ని బట్టి , మా వాడికి ఎంత జుట్టు మొలిపిస్తారో అంత జుట్టూ మొలిపించి , ఎంత వయస్సు , ఎంత పొట్టా తగ్గించగలరో అంతా తగ్గించి ,   మాకు ఈ సంభందం ఖాయం చేయండి " అని కోరాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ స్వంత కథ .

10.దాని కోసమే పెళ్లి   **30-4- 26**

ఇద్దరు సాఫ్ట్ వేర్ వుద్యోగినులు , ఒకే కంపెనీలో కొంత కాలం పాటు కలిసి పనిచేసి ఆ తరువాత వేరు వేరు కంపెనీలలోకి వెళ్లిపోయారు . వీరి పేర్లు సుమ మరియూ రమ్య . ఈ సుమా– రమ్యాలు ఇద్దరూ మళ్ళీ ఐదేళ్ల తరువాత ఒక పెళ్లి విందులో అనుకోకుండా కలుసుకున్నారు . ఇద్దరూ రూ ఒకరి నోకరు తేరీ పారా చూసుకొన్నారు.

“నాకు అసలు పెండ్లే వద్దు . నాకు దొరికిన స్వతంత్రం నేను పోగొట్టుకొను “అని భీశ్మ ప్రతిజ్ఞ చేసిన ఈ సుమ గుట్టుచప్పుడు కాకుండా పెళ్లి చేసుకున్నట్లుంది , కానీ మెట్టెలు మంగళ సూత్రాలు హ్యాండ్ బాగ్ లో దాపెటుకున్నది ,అని రమ్య గ్రహించింది .

రమ్య ఇట్లా గ్రహిస్తూ ఉండగా “నాకు అసలు పెండ్లే వద్దు . నాకు దొరికిన స్వతంత్రం నేను కూడా పోగొట్టుకొను “అని భీష్మ ప్రతిజ్ఞ చేసిన ఈ రమ్య గుట్టుచప్పుడు కాకుండా పెళ్లి చేసుకున్నట్లుంది , కానీ మెట్టెలు మంగళ సూత్రాలు హ్యాండ్ బాగ్ లో దాపెటుకున్నది ,అని సుమ కూడా గ్రహించింది .

ఎట్లగొట్లా - తమ ఎదురు నుంచున్న వారికి పెండ్లి ఐంది అని ఇద్దరూ గ్రహించుకున్నారు .

“ రమ్యా - అందుకోసమే పెళ్లి చేసుకున్నావటే ?” అని ముందు గా సుమ అడిగింది .
“ సుమా నువ్వు కూడా అందుకోసమే పెళ్లి చేసుకున్నావు గదే. ఇంకా నన్నడగటం దేని కి “ అని రమ్య అన్నది .

“ నువ్వు కూడా అందుకోసమే పెళ్లి చేసుకున్నావు గదే. నన్నడగటం దేని కీ “ అని నువ్వు అంత నొక్కి పెట్టి మరీ అడగాల్సిన పని లేదులేవే రమ్యా . నలభై దాటిన నేను పెళ్లి చేసుకుంటే నాకు పిల్లలు పుడతారా లేదా ? పుట్టిన వాళ్లకు నా రంగు , నా కళ్ళు , నా జుట్టు , వస్తాయా ? రావా ? అసలు వాళ్లకు నాలాగానే రొండు కాళ్ళు రెండు చేతులు వస్తాయా ? రావా ? అనే సస్పెన్సు ఎదురై , అందుకోసమని పెళ్లి చేసుకున్నాను “ అన్నది సుమ .

“నేనూ అంతే నే . పెళ్లి చేసుకున్నాక మొగుడికి హార్ట్ ఎటాక్ వస్తే అతనితో పాటు హాస్పిటల్కి పోవటం , దేముళ్ళకు ప్రార్ధనలు చేయటం , ఈ పసుపు కుంకాలు ఉంటాయా పోతాయా అని ఏడవటం , లో వున్నా థ్రిల్ లన్నీ మిస్ అవుతున్నానేమో ఫీలింగ్ వచ్చి - అందుకోసం పెండ్లి చేసుకున్నానే “ అన్నది రమ్య .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి - స్వంత రచన

9.ఇట్లా అయితే ఎట్లా నే అక్కా ? 28-04-25

ఇట్లా అయితే ఎట్లాసే చెల్లీ ?

అక్కకు అరవై. చెల్లికి యాభై . ఇద్దారూ మాట్లాడుకుంటూ వున్నారు .

" అక్కా నేను చూసే టీవీ సీరియల్ లో ఒకాయన ఉంటాడు . ఆయనకు అసలు పెళ్ళాము ఉండగా ఇంకెవరితో వచ్చి ఆయన్ను మోస పుచ్చి అయన రెండో భార్యగా మారుతుంది . మారి తన సవతి తల్లి తనం కొద్దీ, మొదటి భార్య కూతుర్ని నానా తిప్పలూ పెడుతుంది .ఆ పిల్ల చదువులు ఆపించేస్తుంది .పిల్లను బెగ్గర్ లాగ మారుస్తుంది . ఆ పిల్ల ఇంట్లోనుండి పారి పోయి - ఆకలికి అలమటిస్తూ - నీరసం కొద్దీ ధనవంతుల ఇంటి ముందు స్పృహ తప్పి పడి పోతుంది . ఆ ఇంటి వారు ఆమెను తమ కోడలుగా చేసుకుంటారు . అక్కా మేమూ ధనవంతులమే .మాకూ పెళ్లి కావటం లేని అబ్బాయి వున్నాడు . ఏ అమ్మాయి అయినా మా ఇంటి ముందుకు వచ్చి స్పృహతప్పి పడిపోతే ఆమెను మా కోడలి గా చేసు కుందామని మూడేళ్ళుగా చూస్తున్నాము . కానీ అక్కా ఈ రోజుల్లో ని మొగముండా కొడుకులు అసలు భార్య తోనే వేగలేక ముండమోస్తూ , . రెండో భార్య అన్న ఆలోచన జోలికే పోవటం లేదు . తొందరపడి వేరే దాని వలలో కూడా పడటం లేదు .ఇట్లా గా ఏ అమ్మాయికి కూడా సవతి తల్లి ఉండటం లేదు .ఉండటం లేదు కాబట్టి అమ్మాయిలు తెగ చదివి చక్కని జాబ్ చేస్తూ వున్నారు . అందరూ జాబ్ చేసే వాళ్లే అవటంతో ఆకలితో స్పృహతప్పి పడి పోయే వాళ్ళే ఉండటం లేదు . ఎన్ని కష్టాలొచ్చినా సరే ఏమైనా సరే పిల్లలకి సవతి తల్లిని తెద్దాము అనే ధైర్యమే లేని మొగ వెదవలు ఎక్కువై పోతుంటే , మన కెట్లా సే అక్కా ? ఇహ మావాడి పెళ్లి ఎట్లా అవుతుంది ? "

" చెల్లే – నీ బాధ నీకుంది . కాదన్ను . నా బాధ నాకుంది . అదికూడా విను . నా టీవీ సీరియల్ లో రెండు పెళ్లిళ్లు చేసుకున్న ఒకాయన మొదటి భార్యను ఇంట్లోనుండి తన్ని తగలేస్తాడు .అప్పుడు ఆమె చిన్న చేతి సంచి పట్టుకుని వీధుల్లో తిరుగుతూ ." అమ్మా మీ ఇంట్లో వంట చేస్తాను . నా కింత అన్నం పెట్టండి చాలు " అని బ్రతి మాలు కుంటుంది . ఇప్పుడు నేను కూడా వంట చేసుకో లేక పోతున్నాను . మొగుడి చేత తన్ని తగలేయించుకుని చిన్న సంచీ పట్టుకొని మా ఇంటి ముందుకు ఎవరన్నా వస్తారేమో నని ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నాను . ఎవరూ ఆలా చేయటం లేదు . చూడబోతే మొగుళ్ళు భార్యలను ఇళ్ళనుండి వెళ్ళ కొట్టే ధైర్యం చేయటం లేదని - ధైర్యం చేసినా ఆ వెళ్ళకొట్టబడిన భార్యలు కోర్టులో కేసులు వేసుకొని ఆస్తులు - మనో వర్తి పొంది ధైర్యంతో జీవితాన్ని ఎదుర్కుంటున్నారని తెలుస్తున్నది . ఆడవాళ్లు ఇట్లా ధైర్యం చూపిస్తే మనకెట్లా సే చెల్లీ " మనకు వంట మనిషి ఎక్కడనుండి వస్తుంది ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ

8. మా వాళింట్లో బుద్ధుడు ..   23-04-26

మా వాళ్ళ ఇంట్లో ఒక అబ్బాయి వున్నాడు . వాడి బర్త్ డే నాడు వాడికి ఓ వీడియో గేము ప్రజెంట్ చేసాను .

అది చూసి వాడు అన్నదేమిటంటే " నాకు వీడియో గేమ్లు వద్దు. . ఇది ఆడుతూ చెప్పిన పని చేయటం లేదని నెపం పెట్టి అమ్మా నాన్న నన్ను సతాయిస్తారు .అసలు కారణం తెలుసుకోకుండా దీని వల్లనే మార్కులు తక్కువ వచ్చినయ్యి అని , నాన్న నన్ను తంతాడు .నాన్నకు సపోర్టుగా అమ్మ దీని ని ఛార్జెర్ని దాచేస్తుంది . ఎవ్వరూ   కొత్త బ్యాటరీలు కొనివ్వరు . రిపేరు చేయించరు .చివరకి దీన్ని . నన్ను బ్లాక్మెయిలు చేయటానికి వాడుకుంటారు . నేనా బాధలు పడలేను .ఏదన్న ఆదుకోవాలని పిస్తే నేను నా ఫ్రెండ్ ఇంటికెళ్లి ఆడుకుంటాను .. నా కొద్దు- మీరు నా జీవితంతో ఆడుకో వద్దు"

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

7. నిన్ను అప్సర అని ఎందుకంటాము **?   23-04-26**



ఏ స్త్రీ ఐనా నన్ను అప్సరస అని ఏందుకంటున్నావు ? అని నన్ను అడిగితే నేను ఇట్లా చెపుతాను . మీరైనా ఇట్లాగే చెప్పొచ్చు .

అగ్ని నీటిలో ఉంటాడు . { నీటిలోని వేడిమి రూపంలో ఉంటాడు .}   నీటి లో అనేక జీవులు సృష్టి అవ్వటం నీటి లో అగ్ని ఉండటంవలననే . మానవులతో సహా అన్ని జీవులూ నీటి నుండి సృష్టి అయినవే .

జీవులన్నీ నీటి కొరకు పోతాయి . కొన్ని జీవులు సముద్రపు నీటి కొరకు , మరి కొన్ని నదుల నీటి కొరకు పోతాయి . కొన్ని జీవులు మాత్రము మేఘములో వున్న   నీటి కోసం పోతాయి . ఇవి సృష్టిలోనే పవిత్ర మైన జీవులు. భూమి పైన కల నీటిలో పుట్టి , తమకు కావాల్సిన నీటి కోసం మేఘాలలోకి పోయే పవిత్రజీవుల లో అప్సరాంగనలు ఒకరు. వీరు కేవలం నీటినే తమ దేహంగా కలిగి వుంటారు .

నీరు ఏ పాత్రలో ఉంటే ఆ రూపం తీసుకున్నట్లు, నీరే దేహంగా కల అప్సరసలు , తమకు నచ్చిన అందగత్తెల లోకి ప్రవేశించి ఆ రూపం తీసుకో గలుగుతారు . ఇందుకోసమని -- అప్సరసలు , అందగత్తెలైన మానవ కాంతలను ఎన్నిక చేసుకొని వారిలోకి ప్రవేశించి ఒక రూపము తీసుకునే పనిలో నిమగ్నమై వుంటారు .

మనము ఒక స్త్రీని అప్సరతో పోల్చాము అంటే "అప్సరసలు నిన్ను భూలోకము లోని అంద గత్తెలలో కెల్లా అందగత్తె అని నిర్ణయించి, నీ లోకి ప్రవేశించి నీ రూపము తీసుకోవాటానికి తగినట్లు నీ వున్నావు" అని ఆమెను పొగుడుతున్నట్లు .

అప్సరకు ప్రత్యేక మైన రూపము ఏదీ లేదు కాబట్టి , మనం మెచ్చిన స్త్రీ - భూలోకానికంతటికీ అందగత్తె కాబట్టి , అప్సర తప్పక ఆమెలోకి ప్రవేశించి తీరుతుంది అన్న నమ్మకం కొద్దీ, మనము ఆమెను అప్సర అంటున్నాము . అందగత్తెలలోకి ప్రవేశించటం అప్సరసల నైజము కాబట్టి, మన ప్రేయసిని మనము అప్సర అనటంలో , అసత్యం గానీ అసమంజసం గానీ ఏదీ లేదు . ఇబ్బందీ కూడా ఏమీలేదు . నా సంగతేమిటని భార్య వెంటపడనంత వరకూ .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత రచన

ఋగ్వేదంలో నుండి బయల్పడిన ఒక విషయాన్ని అనుసరించి ఇది రాయటం జరిగింది .

6.తండ్రి మీద ప్రేమతో **21-04-25**

శివరామయ్య గారు పట్టణంలో ఉంటుంటాడు . అయన పొలాలు పల్లెటూర్లో ఉంటవి . ఈయన కి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హాస్పిటల్ లో పడి, అక్కడ తెప్పరిల్లి ఇంటికొచాడని తెలిసింది .... మరి ఆయనను పలకరించడం మన బంధు దర్మం కదా అని అయన ఇంటికి వెళ్ళాను . అయన వీల్ చైర్లో ఓ చెట్టు నీడన కూచుని సేద తీరుతూ వున్నాడు . ఎదురుగా ఒక ఖాళీ కుర్చీ కూడా వున్నది - నాలాంటి వారి కోసం . నేను అందులో కూచుని

" అసలు ఏమయ్యిందంటారు ?"
" ఎం ర్ ఐ స్కానింగు లు తీసారా ? అందులో ఏమి బయట పడింది ?'
"ఎం తింటే వచ్చిందన్నారు ?"
" టీ కాఫీలు మానేయమన్నారా ?
" వాళ్ళు చెప్పిన చెప్పక పోయినా మీరు నాన్ వెజ్ తగ్గించుకోవాలి "
" మందులు మంచి కంపెనీ వేనా ?"
" ఇదే మొదటి స్ట్రోక్ అన్నారా ?

అని నేను అడిగిన దానికల్లా అయన ఎదో ఒక సమాధానం ఇస్తూ వున్నాడు . ఆ సమాధానం మీద నేను ప్రశ్నలు వేస్తున్నాను . ఇట్లా చేస్తే "మనం రోగియొక్క ప్రాణాల మీద అత్యంత శ్రద్ధ పెడుతున్నట్లు" అని , ఎవరూ చెప్పక పోయినా గానీ నాకు తెలుసు .

వున్నట్లుండి నా తల మీద ఒక దుడ్డు కర్ర దెబ్బ పడ్డది . ఆ దెబ్బకు విశ్వవ్యాప్తంగా విస్తరించి వున్నా ఇంటర్ నెట్ నా కంటి ముందు కనపడ్డాది . కనపడి మాయం ఐంది . ఎవర్రా ? అని వెనక్కి తిరిగి చూసే సరికి శివ రామయ్యగారి పెద్ద పాలేరు దుడ్డు కఱ్ఱపట్టుకుని నాకు దర్శనం ఇచ్చాడు . అతని వెనుక శివరామయ్య గారి పెద్ద కొడుకు విష్ణువర్ధన్ ఎంతో విచారంతో నుంచొని వున్నాడు .
అతడు ఇట్లా అన్నాడు "డాక్టర్లు నాన్న గారిని 3 నిముషాల కి మించి మాట్లాడించ వద్దన్నారు .మీరు మూడు నిమిషాలు దాటారు . ఆ టైము దాటితే మానాన్నకు మళ్ళా బ్రెయిన్ స్ట్రోకు వస్తుందేమో నని మాకు ఆందోళనగా వుంది . ఆ ఆందోళన కొద్దీ , ఎవరైనా సరే మా డాక్టర్ గారు చెప్పిన 3 నిమిషాలకు మించి మానాన్నను మాట్లాడిస్తే వాళ్ళ తలను పగల కొట్టాలని ఒక నిర్ణయం తీసుకున్నాము .కాబట్టి మీ తల పగిలినందుకు మీరేమీ అనుకోవద్దు . మా తండ్రి ప్రేమను అర్ధం చేసుకోండి " అని నా చేతులు పట్టుకున్నాడు .

మేము పాలేరును తెచ్చి పెట్టుకున్నాము కదా ? అతన్ని వృధా పోనివ్వటం ఎందుకని ఈ 3 నిముషాల సంగతి ముందుగ ఎవ్వరికీ చెప్పటము లేదని కూడా అతడన్నాడు

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ .

5. మా మాస్టారి గారి తెలిపే పేరు..   20-04-26

మా మాస్టారు గారు అయన దారిన అయన పాఠం చెప్పుకుంటుంటే , మేము తాయిలాలు నములుకుంటా , కబుర్లు చెప్పుకుంటా , క్లాస్ కి అల్లరి సొగసులు అద్దుతుండేవాళ్ళం . ఆయన సర్లే అన్నట్లు వూరుకుండేవాడు .పిల్లి కుంటిది అయితే , ఎలక దాని ఎదర్న డాన్స్ లాడిందన్నట్లు .. మా అల్లరి పెరిగి పెరిగి పెద్దదై ..పోయింది . ఆ అల్లరికి నేనే లీడర్ .

మా అల్లరి స్రుతి మించిన ఒక రోజు మా మాస్టారు నన్ను తన దెగ్గరికి పిలిచి , " ఒరే వీడు మీ బెంచీల దెగ్గరికి వస్తాడు .. కాస్త సర్దుకొని చోటిస్తే .. కబుర్లు చెప్పి పోతాడు ..ఏ అల్లరి ఎట్లా చేయాలో ప్లాన్లు చెపుతాడు . ఒక బెంచీ దెగ్గర అయిపోతే, ఇంకో బెంచీ వాళ్ళ దెగ్గరికి వెళ్లి, వాళ్లకు చెపుతాడు .. సరేనా " అని వాళ్ళకి విషయం చెప్పి " వెళ్ళిరా నాయకా" అని నన్ను ప్రోత్సహించాడు . నేను కదలక తప్పనంతగా భుజం మీద నెట్టి మరీ ప్రోత్సహించాడు.

ముందుగా నా పక్క బెంచీలో కూర్చోనున్న నా ఆప్త మిత్రుల వంక చూసాను .
ఆ నా మిత్రులు , వాళ్ళమధ్య ఎంతో స్నేహం వున్నదని ప్రకటించుకోవటానికి అన్నట్లు ఒకళ్ల నొకళ్లు ఆనుకొని కూర్చొని వున్నారు . నేను వారి బెంచి వేపు చూడగానే , ఆలా అనుకోని అనుకోని కూర్చున్న వాళ్లు కాస్తా , నాకు చోటు కనపడకుండా చేయటానికని .. ఎడం ఎడంగా .. విశాలం విశాలంగా . పంగలు చాపి కూర్చున్నారు. సెం ఏ బెంచీ వేపు చూసినా అలాగే జరగ సాగింది . అప్పుడేమనుకున్నానో ఇప్పుడు గుర్తులేదు . కానీ వాళ్ళు నన్ను సంఘ బహిస్కారం చేశారని ఇప్పుడు అనిపిస్తుంది .
" వెళ్ళారా వెళ్లు " అని మా మాస్టారు ఎంతైనా ప్రోత్సహించారు .. కాస్త ఖాళీగా కనిపించింది నా బెంచీనే కాబట్టి వెళ్లి అక్కడే కూర్చున్నా " అప్పటి నుండి అల్లరిని నా క్లాస్ రూమ్ బయటనే వుంచాను .

ఎవరేమనుకున్నా గానీ సంఘ బహిష్కరణ ఎంతో జెంటిల్ అండ్ ఎఫెక్టివ్ . అది ఇప్పటికీ ఉండివుంటే జనం ఇన్ని తప్పు దారులు తొక్కేవారు కాదు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ యొక్క సొంత కధ

4.ఆమె ప్రియుడు **18-04-26**

ఎవరి మనుమరాలు అంటే వారికి ముద్దు. గొప్ప ముద్దు . కాదా ?
నేను సాంబిరెడ్డి అనే నా మిత్రునితో ముచ్చటిస్తూ
“ఏమి కావాలె తల్లీ “ అని మా మనుమరాలిని అడిగినపుడు “ కారు కొను తాతా” అని అడిగింది . అందుకని దానికి నచ్చిన బ్రాండ్ రంగు లో ఇంకో కారు కొంటున్నాము . అది పెట్టటానికి జాగా కూడా కొంటున్నాము . అందులో కారు కోసం పెద్ద షెడ్ వేసుకుంటున్నాము” అని కబుర్లు చెప్పాను .

“నా మనుమరాలు అయితే “ జోడెడ్లు కొను తాతా” అని అడిగింది . అసలు మేము ఎడ్లను పెంచటం మానివేసి దశాబ్దాలు ఐంది . “ఇది ఇప్పుడు ఇట్లా అడిగింది ఏమి చేయటం రా దేవా? దాని ముద్దు ఎలా తీర్చటంరా నాయనా ?”అని మేము ఆలోచిస్తున్నాము అని తన మధురమైన బాధను నాకు చెప్పు కున్నాడు సాంబిరెడ్డి.

“ శివుడు ఆమె ప్రియుడు కాబట్టి ఆమె అట్లా అడిగిందేమో ? అందరూ అట్లా అడగరు” అని నేను అన్నాను .

ఇక చెప్పటానికి ఏముంది ? ఆ మరునాడే అయన ఎడ్లను కొనుక్కొచ్చాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

3. ఒకనాటి ప్రయాణం **17-04-26**

{ పేస్ బుక్ వారి ప్రకారం ప్ ఇది ఒక్క రోజులో 378 వ్యూస్ పొందింది }

ఎన్నడో 30 ఏండ్ల క్రిందట జరిగింది ఇప్పుడు ఎందుకు గుర్తుకు వచ్చిందో తెలీదు . అప్పుడు మేము రాజముండ్రి లో వున్నాము . మేము రాత్రి నిద్రకు ఉపక్రమిస్తూ ఉండగా - పోస్ట్ మ్యాన్ వచ్చి మా మామగారు చనిపోయినట్లు టెలిగ్రామ్ అందచేశారు . అప్పటికింకా సెల్ ఫోన్లు రాలేదు .

రాజముండ్రి నుండి సింహాద్రి లో బయలుదేరితే , తెనాలి పక్కనే వున్నా చెరుకు పల్లి -దాని పక్కనే వున్నా గుళ్ల పల్లి కి వెళ్ళటం లేటు అవుతుందని మేము రాజమండ్రీ - తెనాలి బస్సు ఎక్కాము . నా భార్య తన తండ్రి మరణం పట్ల దారంతా కన్నీరు కారుస్తూనే వుంది . కానీ తన పుట్టిల్లైన గుళ్ల పల్లి సమీపిస్తూ ఉండగా నా భార్య కండ్లు కాల్వలు కట్టేట్లు ఏడవసాగింది .

అప్పుడు అదే బస్సులో వున్నా స్త్రీ ఒకామె నా వంకచూసి " ఏందీ నాయన చూడబోతే కొత్తగా పెళ్ళైనట్లుంది . బంగారు తల్లిలా వుంది . ఏమన్నావు ? ఎందుకు కొట్టావు ? అని నన్ను కాస్త మందలింపుగా ప్రశ్నించింది . ఆమె దుఃఖించటం సహజం కాబట్టి అది ఆగటం కూడా సహజంగానే జరగాలి అన్న ఆలోచనతో నేను -ఆమెను ఓదార్చటమే లేదు . దీనిని బట్టి , నేను నా భార్యను కొట్టి , ఆ కోపంతో ఆమె ఏడ్పును పట్టించు కోవటమే లేదని ఆ స్త్రీ భావించి అట్లా ప్రశ్నించింది . ఆరోజులలో పెద్దవయసు స్త్రీలు పెళ్ళైన యువతులను బంగారు తల్లి అని, , లక్ష్మీ దేవిలా ఉందని మెచ్చుకోవటం సర్వ సహజము అని సరిపెట్టుకుందాము .ఇప్పుడు ఏఈ కాస్త కంప్లిమెంట్ ఇవ్వటం కూడా గతించిపోయిన మంచి నాగరికత అయిపోయింది .

ఇప్పుడు కూడా మనం ఎన్నో ప్రయాణాలు చేస్తూ ఉంటాం . కానీ ఒకరు మనజోలికి వచ్చే వీలు లేని ప్రైవసీని కోరుకుంటూ ప్రయాణిస్తాము . బర్రున కర్టెన్లు లాక్కుంటాము . మనం ఒకరి కష్టాన్ని చూడటానికి తెలుసుకోవటాని కి దడుస్తూ ప్రయాణిస్తాం . చావు ప్రయాణం కోసం ఇప్పుడే రిహార్సల్స్ వేసుకుంటున్నట్లు ప్రయాణిస్తాము .

పై విధంగా ఆమె అడిగిన తర్వాత , ఈ సమాజం చూపే మంచితనం పై ప్రేమ కలిగి " లేదమ్మా, వాళ్ళ నాన్న చని పోయినాడు . అందుకు ఏడుతున్నాము .ప్రయాణం చాలా లేటు పట్టింది . తండ్రిని ఆఖరి చూపు చూస్తానో లేదో అని ఏడుసున్నది ." అని చెప్పాను. అప్పుడామె లేచి వచ్చి మా ఆవిడ పక్కన కూచుని మా ఆవిడ కన్నీరును తన పైట చెంగుతో తుడిచింది. ఏవో కొన్ని ఓదార్పు మాటలు చెప్పింది . ఇప్పుడిలాంటి మంచి వారు గతించి పోయారు. వారితో పాటు మంచి కాలం కూడా గతించి పోయింది . గతించి పోయిన మంచి కాలాన్ని గుర్తు తెచ్చుకుంటుంటే - ఆ మంచి మనిషి గుర్తుకు వచ్చింది . ఇప్పుడైతే ? " అయితే " శవాన్ని ఐసు బాక్స్ లో పెట్టి వుంటారు " అనే ఒక్క మాట అంటే అంటారు లేదా నా ప్రయాణంలో ఇదేమి దరిద్రమో ? అనుకుంటారు .శవాన్ని ఐసులో అది పెడితే సర్వ దుఃఖాలను హరించి వేస్తుంది అనుకోవటం ఇప్పటి జనం అభిప్రాయంగా ఉంటుంది .

ఈ రోజున , మానవత్వమే పునాదిగా మంచిగా మెదిలే న మనుష్యులు అనేవారే లేకపోతే - భవిష్యత్తు తరానికి మంచికాలం ఉంటుందా ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ స్వంత రచన

2. గుర్రం చెవిలో గూర్లీ అని ఉంటది . దాన్ని తీసుకొచ్చి గూగుల్ కి వేశారు .అప్పటినుండి అది ప్రపంచ లో నెంబర్ వన్ ఐంది .

ఈ సంగతి నేను చెప్పిందాకా గూగులు వాళ్లకి తెలీదు . వాళ్ళు నాకు చెప్పేదాకా నాకు తెలీదు .

1. గర్జన

ఈ మధ్యన చాలా మంది బ్రాహ్మణులకు వ్యతిరేకంగా ఏవో పోస్టులు పెడుతూ వున్నారు . దీనికి వ్యతిరేకం గా అన్నట్లు ఎవరో ఒకాయన "మేము మహా సభ పెట్టి "బ్రహ్మ గర్జన" చేస్తాము అని పోస్టు పెట్టాడు.

బ్రాహ్మణులందరి లోనూ సాక్షి వారి జంఘాల శాస్త్రిని మించినవాడు లేడు . బ్రాహ్మణులలో ఒకడి గొప్ప అంటే ఇంకొకడికి పడది . అందువల్ల ఆయన్ను గర్జన సభకు పిలవరు . కానీ జంఘాల శాస్త్రి వేదిక మీదకు దూసుకు వచ్చి ఇట్లా గర్జించటానికి సిద్ధ పడుతూ వున్నాడని - పోలీస్ వారి వేగుల ద్వారా తెలిసింది .

జంఘాల శాస్త్రి ఇట్లా గర్జించ పోతున్నాడుట " ఒరేయి బ్రాహ్మణేతర శుంఠ లారా .. ఇతర ప్రాణులను ఆహారం గా తింటూ బ్రతికే జంతు జాలం ఎంతో వున్నది. కానీ మనిషిని , పులిని ,

సింహాన్ని తన ఆహారంలో భాగమనుకున్న జంతువులేదు . సింహం మరొక దానికి ఆహారం కావటానికి వీలులేకుండా సృష్టి జరిగినట్లు, మీరు దడిపిస్తే దడవకుండా ఉండటానికి , మీరు తుడిపేద్దాము అనుకుంటే తుడిపేయటానికి వీలు లేకుండా, మీరు ఎదో పీకుదాము అంటుకుంటే పీకటానికి వీలు లేకుండా బ్రాహ్మణులూ సృష్టించ బడ్డారు . . ఇంతకన్నా ముందు నీలాంటి వారెందరో .. బ్రాహ్మడిని పీకేయాలని ఉద్యమాలు చేసి చివరికి ముండమోసారు . వాళ్ళకి దేముడు బుర్ర ఇచ్చాడు . మాకు బుర్రకలోడు వద్దు అని మీరు అన్నపుడే వాళ్లు లేకుండా పోతారు . ఎక్కడికంటే బుర్ర వున్నా వాడు కావాలని వెతుక్కునే అమెరికాకు పోతాడు , అక్కడి మల్టీ నేషన్ సంస్థల ల లోకి పోతాడు .అప్పుడు నువ్వు మాకు టెక్నాలజీ ఇవ్వు అని అమెరికా బ్రాహ్మణుడినే అడుక్కుంటావు.

నీకు బుర్ర ఉంటే మన భారత భూమికి ఘన కీర్తి తెచ్చిన బుర్ర గల వాళ్ళ మీద పడి ఇలా ఎడవ్వు ,బ్రాహ్మణులూ సృష్టి చేయని శాస్త్రము ఏమున్నదో చెప్పారా ? నువ్వు కూడా నీ బుర్రపెంచు కొంటె భారత్ కి మరింత కీర్తి జోడిస్తావు . నీకు బుర్రవుంటే మల్టీ నేషనల్ కంపెనీ వాడు - బ్రాహ్మణునితో పాటు నిన్నూ జాబు లోకి పిలుస్తాడు. . నీకు దేముడు బుర్ర ఇయ్యలేదని బ్రాహ్మణుల మీద పడి ఏడిస్తే నీకు బుర్ర వస్తుందనుకుంటున్నావా రా ? ఓ బుర్రతక్కువ సన్నాసీ ..”

ఇంతలో ఎవరో మైకు కుట్ర చేశారు . కాబట్టి జంఘాల శాస్త్రి ఆగిపోయేడు .

రచన వారాణసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి .